శ్రీ రామలింగేశ్వర శతకము

13104

శ్రీమత్పరదేవతాయైనమః

శ్రీ

శ్రీరామలింగేశ్వరశతకము

చెళ్లపిళ్ల వెంకటేశ్వరకవిచే

రచింపబడెను.

కానూరగ్రహారం

కు తాలూకా, పశ్చిమగోదావరిజిల్లా.

మొదటికూర్పు 1000 ప్రతులు.

వంగూరి హనుమంతరావుగారిచే

శారదాముద్రశాలాన్ముద్రితము

తణుకు

1935

వెల 2 అణాలు.

కృతజ్ఞత

ఉ॥ మాపినతాతగారికిఁగు ♦ మారుడువిజ్ఞుడు సోమయాజినా
యీపని కెంతొసంతసిలి ♦ యిచ్చెననచ్చునకైన ద్రవ్యమున్
లోపము సేయకేకులము ♦ లోఁగలవన్నను బైటబెట్టఁగా
లోపలనెంచిగూర్చెబెను ♦ లోభులు మోముల ధఃకరింపగన్.

శుభమస్తు,

శ్రీమత్పరదేవతాయైనమః

శ్రీరామలింగేశ్వరశతకము.

1 శా. వేదంబుల్ స్మృతులుం బురాణములునీ ♦ విశ్వంబు సర్వంబునీ
గాథల్ వర్ణనసేయ లేమనినదు ♦ ష్కర్ముండ? పాపుండనే
నో దేవా? జడబుద్ధినే మెఱుగుదున్ ♦ యుష్మద్గుణానీకమున్
శ్రీవైవారగవర్ణనంబు సలుపన్ ♦ శ్రీరామలింగేశ్వరా

2 శా. శ్రీమద్రాప్యనగాధివాస హిమభూ ♦ భృత్కన్యకాలోపయో
సోమాదిత్యహుతాశనాంబక సుర ♦ స్తోమార్చితా నిన్మదిన్
నేనుం బొప్పగ భక్తిం గొల్చు జనుడే ♦ నిర్వాణరాజ్యోన్నత
శ్రీనుంచుండని నొక్కి పల్కరె బుధుల్ ♦ శ్రీరామలింగేశ్వరా

3 శా. కాకల్ పేలుచు కాలముంగడపగ ♦ గక్షింతుగా నీమదిన్
గోరంతైనను నీదు సేవసలుపన్ ♦ గోరంగబోనెట్టులీ
నేరస్తుందురితాత్మ బ్రోతువొ దయన్ ♦ నీవాడనన్ బ్రోవగా
భారంబంతయు నీదమ్మిలను దే ♦ వా రామలింగేశ్వరా

4 శా. మరితాత్ముండను దుష్టబుద్ధిని మహా ♦ దుర్మార్గుడన్ గ్రూరుడన్
భరమిత్తో చెడునాదు జీవనమున ♦ న్బాధించెదో బ్రోచెదో
వరదా నాదగు భారమంతయును నీ ♦ పై మోపియున్నాడనీ
చరణాబ్జంబుల నంటినాదు మనమా ♦ శా రామలింగేశ్వరా

5 మ తెలివింజెందినదాది నిద్రనుసుషు ♦ ప్తింజెందునందాక నా
తలఁపుల్పాపయుతంబులందునొకటిం ♦ దర్శింపపుణ్యాస్పదం
బులవంబుంగనరాదునన్ను నెటులం ♦ బోషింతువో మృత్యువుం
దలపన్భీతియగున్మనంబున మహా ♦ త్మా రామలింగేశ్వరా

6 మ జననంబందిన ప్రాణులన్నిటికిచ ♦ ర్వంజేయఁగానెప్పుడో
వనమందో జలమందొ సద్మమునసో ♦ వచ్చుంగదా మృత్యువం
చునుకాలుండదయుండటంచెరిగియున్ ♦ నుంతైననీ పాదసే
వనముంజేసితరింపఁబోరకటదే ♦ వా రామలింగేశ్వరా

7 మ సుతులంచుస్థనమంచు దారయనుచుం ♦ జుట్టాలటంచున్సదా
మతిమోహించుచుదంభముల్వలుకుచున్ ♦ మాయాతిరోధానులై
గతియాపంతయు నెంచఁబోరకకడుపే ♦ కైలాసమన్పల్కుదు
ర్మతిమంతుల్గలరిందుకొందరుమహా ♦ త్మా రామలింగేశ్వరా

8 మ జడలన్పెంచినభూతిదాల్చిననద ♦ స్నానంబులన్ సల్పినన్
దడఁబాటొందక వేదముల్జదివినన్ ♦ దంభంబుగ్రోధంబునున్
జడతన్వీడక సత్ప్రవర్తనమునున్ ♦ శాంతంబునున్గల్గినీ.
యడుగుల్గొల్వక రాదుమోక్షపదమ ♦ య్యా రామలింగేశ్వరా

9 శా కాశీనాథునిజూడనేగినమహా ♦ కాళేశ్వరుంగాంచినన్
శ్రీ.శైలేశుభజించినన్గాంచినన్ ♦ శేషాచలాధీశ్వరు
న్నాశన్వీడిభవమ్ముద్రోసిమదిలో ♦ నాత్మన్నినున్గొల్వకే
శ్రీశారాధితమోక్షమందగలరే ♦ శ్రీరామలింగేశ్వరా

10 శా సారాయింగొనిమాంసముల్దినిదురా ♦ చారుండునై చోరుడై
జారుండై చలరేగు ధూర్తుడునుదా ♦ శాంతాత్ముడై నీపద
శ్రీరాజీవయుగంబునొక్కపరిలో ♦ జేర్పంబునీతాత్ముడై
శ్రీరామార్చితనిన్ను జెందునటయో ♦ శ్రీరామలింగేశ్వరా

11 శా కాంతంబుత్రిలనర్ధమున్విడచినన్ ♦ గాంతారముజ్జేరియే
కాంతావాసమునిశ్చయించిననొగిం ♦ గామాదులన్గెల్పిని
శ్చింతన్నీదుపదమ్ములంగొలువకే ♦ చేకూరదమ్మోక్షమా
వంతైనన్శ్రితకల్పభూరుహమదే ♦ వారామలింగేశ్వరా

12 శా పాపంబంచునుబుణ్యమంచునెదలో ♦ భావింపకావంతయున్
ఏపున్మీరిశఠుండనై తిరిగియే ♦ నిన్నాళ్లునీమీదనా
పాపంబుల్హరియించిమోక్షమిడనీ ♦ పాదంబెదిక్కంచునో
శ్రీపత్యర్చితనీపడానబడితినిన్ ♦ శ్రీరామలింగేశ్వరా

13 మ ధనదుండిష్టసఖుండుధేనువునుజిం ♦ తారత్నమున్గల్పకం
బునునొప్పారెడుమేరుభూధరముబల్ ♦ మోదంపుజేవిల్లుశ్రీ
వనితానాథుడుపాదసేవకుడహో ♦ స్వామీసమస్తావనిన్
నినుబోల్వేలుపుగాననానసయెచకే ♦ నిన్రామలింగేశ్వరా

14 శా ధనువామేరువువాసమారజితభూ ♦ ధ్రిమ్భృభిరాట్కన్యకా
నినుసేవించెడుభక్తురాలయినసీ ♦ నేమంబదేమోసతం
బునుబిచ్చంబునునెత్తుదంటఫణుల ♦ న్మోదంబునన్దాల్తువం
టనయుంబుల్కావలకాటనుండెదవటా ♦ హారామలింగేశ్వరా

15 కడిమింగాలుని గొ్వ్రడంచియునిలో ♦ కంబెల్లశ్లాఘింపనా
బుడుతండా మునిరాట్టనూభవునకున్ ♦ బొల్పొందదీర్ఘాయు
విడినావంబటశ్రీతాళులన్ప్రియముమై ♦ యీరీతిగాపాడగా
మృడినీకున్నరివేలుపెవ్వరిలనో ♦ శ్రీరామలింగేశ్వరా

16 మ సిరిసంపత్తులగూర్పగా గలుగుజే ♦ జేలున్న చోనుండవ
చ్చరయుంగామృతిలేనిజీవనమునీ ♦ యంజాలు వేల్పుల్భవిన్
బరిశీలింప ద్వధన్యులొండుగలరే ♦ భావింపమృత్యుంజయా
ఖ్యరహిండాలిచిమృత్యుభీతినుడ పం ♦ గారామలింగేశ్వరా

17 శా ఆలుంబిడ్డలు నేడ్వసాగరఫవా ♦ తాబద్ధకంఠంబుతో
నేలావ్రైచిన కాలుచేతులటులే ♦ యీక్షింపగన్పట్టున
ప్డైలానిన్ను భజింతుగాననిపుడే ♦ యిచ్చన్భవత్పాదముల్
ఫాలంబంటగభక్తి మ్రొక్కెదనుదే ♦ వారామలింగేశ్వరా

18 శా కొంపల్కాలెడు వేళనీరమునకై ♦ కూపంబులన్ద్రవ్వగా
బంపుల్వెట్టగజూచుమూర్ఖునటుల ♦ న్వాతాదిరోగాళిచే
దెంపుల్లేక యబాధనొందునపుడీ ♦ దేహంబుతో నిన్ను న
ర్చింపంజూచినలాభమేమిగలదో ♦ శ్రీరామలింగేశ్వరా

19 మ మాడతల్లోమునగానకుందునపుడే ♦ మోహాంబున్మైగాంతలున్
గడిసేపైననువీడనప్పుడెకను ♦ ల్కాన్పించునప్రేమనం
బెడసీనప్పుడెదండమూతగొనన ♦ ప్డేనీదుపాదంబులన్
మృడసేవించెడువాడెధన్యుడగునో ♦ శ్రీరామలింగేశ్వరా

20 మ సిరులందూగెడునాడుధర్మమునుదా ♦ చేయంగయత్నింపక
సిరిబోనేడ్చినవానిచాడ్పునతను ♦ శ్రీబోనియన్నాళ్లనీ
చరణాబ్జంబులుగొల్వనేరకటుపై ♦ జాయాసుతుల్ రోయగా
గరమున్నొరబడేడ్చునీయెఱుకలే ♦ కన్రామలింగేశ్వరా

21 శా అన్నాకన్నులఁగల్వలంగెలుచుమో ♦ మబ్జారినింగేరుమే
నెన్నంగారంగుమెరుంగునేలగలదో ♦ యీయిట్టిమాతమ్మునిన్
బిన్నన్నాయమకూచిపట్టుగొనిపి ♦ ప్పింజేసియామీఁదటన్
గన్నుల్గానకయుండునట్లొనరిచెం ♦ గారామలింగేశ్వరా

22 మ జనకుండెంతయుబిన్ననాడెసురభూ ♦ స్వామింగనంబోవనా
యనుజన్మన్నునుబెంచిపెద్దలగజే ♦ యంజాలితానట్టిమా
జననిత్రీమణిపుల్లమాంబయమితో ♦ త్సాహంబుమైయుండనీ
కనులున్గుట్టెనకష్టపెట్టనకలం ♦ కారామలింగేశ్వరా

23 మ యెటుమాతమ్మునిబ్రోతువోకనులనీ ♦ వింపొందగానిచ్చినీ
వెటుమాతల్లికినంతసంబిడెదవో ♦ యేరీతినాకన్నులం
బటుమోదాంబుకణంబులంగరపెదో ♦ భద్రంబులన్గూర్పన
న్నిటదిక్కెవయటంచునమ్మితినితం ♦ డ్రీరామలింగేశ్వరా

24 మ కనలోకంబులనెల్లసేయనటుపై ♦ గారుణ్యమేపారగా
బెనుపన్మీదలయంబొనర్పవిధివి ♦ ష్ణీశాఖ్యలందాల్చిపెం
పుననేతృత్వమునూనివెల్గునినునం ♦ పూర్ణున్నిరాకారునో
వనజాక్షార్చితగొల్తునెమ్మదినిదే ♦ వారామలింగేశ్వరా

35 మ ధనహీనుల్ తమపొట్టకై పుడమిలో ♦ దాస్యమ్మునుం జేసిరా
ధనవంతుల్ తమపొట్టకుర్ జరుగకే ♦ దాస్యమ్మునూహింతురే
కనగాగారణమేదొ యుండదగురా ♦ కాచంద్రశుభ్రాంగ వే
గని కారమ్మున జెప్పవేడదనుచ ♦ కర్ణ రామలింగేశ్వరా

36 మ కలికాలంబని యొందువా యదియునుం ♦ గాదందువా వీరిపా
ప్ఫలమేయిట్లు ఫలించెనంచ నెదవా ♦ వల్కంగబో వద్దియున్
శిలరూపంబవనిర్దయాపరుడవా ♦ చెప్పంగనం దేహమా
చలమా మారువచింపనీకు జగతీ ♦ శా రామలింగేశ్వరా

37 శా ఏ దేను త్తరమీయకుంటతగునా ♦ యీరీతినీవున్నచో
వేదాలాస్మృతులా పురాణములయే ♦ విద్వాంసునో జేరిత
త్త్వాదాలంబడినం గ్రహింపనికనీ ♦ శక్యందిగందావిబల్
మోదంబీదగు ముద్దుపల్కులనుశం ♦ భూ రామలింగేశ్వరా

38 మ నిగమార్థమ్ము లెరింగి వైదికకులా ♦ నీకమ్ము శ్లాగింపగా
నిగ మోక్షంబగు కర్మకాండము మహా ♦ నిష్ఠన్ సదా సల్పిరో
జగదీశా భవదీయపాదములని ♦ చ్చంగాల్చి శుద్ధాత్ముడై
జగతిన్ జోగవధాని పేరుగనెనీ ♦ శ్రీ రామలింగేశ్వరా

39 శా ఆపుణ్యాత్ముని పెద్దబిడ్డను బుధా ♦ హ్లాదక్రియాలోలువుం
డే పాపమ్ము నెరుంగ దుత్తముడు మ ♦ మ్మాపొద్దు సంప్రీతిమై
కాపాడుంగద మత్పితామహుడు వీ ♦ కన్ వేంకటేశాఖ్యుడో
పాపారణ్యకుఠార నీలగళ దే॰ వా॰ రామలింగేశ్వరా

40. శా. తాతంబోలె గుణాలనీతడని వి ♦ ఖ్యాంబుల్ నుతింపంగ వి
ఖ్యాతిన్ వైదికవిద్యలంబడసె జో ♦ గయ్యాహ్వయుండాతనిన్
మాతండ్రిం దనపట్టబెట్టుకొనె న♦న్యాయంబుగా మృత్యువా
దైతేయార్చిత సర్వబంధువులు ♦ గుందన్ రామలింగేశ్వరా

41 శా. అన్నా వత్తును ముందునీవరుగుమా ♦ యన్నట్లు సోదర్యునిన్
వెన్నాడెన్పినతండ్రియున్మదకలన్ ♦ వెందుఃఖవారాసి నే
తెన్నుంజూపక ద్రోసివైచి యతడున్ ♦ ధీమంతుడేయైననే
మన్నా వేంకటరామయాఖ్యుడుమహా ♦ త్మారామలింగేశ్వరా

42 మ. తనకున్ రెండవపుత్రుడై దనరు వే ♦ దాధ్యేతనాగావధా
న్యనువానిం బినతండ్రికిచ్చె సుతుగా ♦ నాహేతువన్ పుత్రసం
తునుగోల్పోయెనుమత్పితామహుడు శు♦ద్ధుండార్యసంపూజ్యుడా
యనకే జన్మపు బాపమిట్లొసగెన ♦య్యా రామలింగేశర్వా

43 సీ. పూర్వార్జితంబైన ♦ భూమి సుంతయులేక
పోయిన మాతాత ♦ పొల్పుమీర
పదిమందికిడిమేము ♦ ముదమొందగాగల్గు
మాన్యంబువెట్టిన ♦ మాన్యుడెలమి
వేంకటేశాఖ్యుడు ♦ వేదవిదగ్రణి
మాతండ్రివోయిన ♦ మమ్ముదాను
గన్నసంతానమ్ము కైవడి ♦ సంప్రీతి
గనుగొనిబ్రోచిన ♦ కరుణశాలి

గీ. పతికి నెదురాడ నేరని ♦ పరమసాధ్వి
మత్పితామహి లక్ష్మమ్మ ♦ మాన్యచరిత
వీరిరుణమును దీర్పనే ♦ నేరుతునొకొ
రామలింగేశ రజతాద్రి ♦ రాజవాస

46 మ. తనయుల్ వోయినగాని మమ్ముదమ సం ♦ తానమ్ముగా బ్రీతిమై
గనుచుం బెండిలిమున్నుకార్యముల జ ♦ క్కం జేసి మామీదనే
గనులం బెట్టుకయున్న వృద్ధులను వీ ♦ కన్నీడి మా నాయన
మ్మను దాతన్ పరవాసమొప్పితి మహాత్మా ♦ రామలింగేశ్వరా

47 మ. తనచేతం గలభూమినంతయును స్వా ♦ తంత్ర్యమ్మునావంతయున్
మనమందెన్నక వ్రాసియిచ్చిన మహా ♦ మాన్యుండు మా తాతయా
యనలో పంబిసుమంత లేదయిననా ♦ యాకర్మమే మోసి వా
మనమొప్పన్బరదేశవాసము మహాత్మా ♦ రామలింగేశ్వరా

48 మ. కుడువంబట్టకు కూడులేదొ ముదుప ♦ న్గోచీయు గాన్పింపదో
కడుపున్ జేతులనూని నెమ్మనమున ♦ న్గానంత సందేహమున్
బడకేరివ్వన స్వస్థలమ్ము విడి పో ♦ వన్నీకు నెట్లొప్పెరా
బడవాయంచు జవాట్లు పెట్టదగు దే ♦ వా రామలింగేశ్వరా

49 మ. నిలువన్నీడయు లేనివానియటుల ♦ న్నీవిట్లు గ్రామాంతరం
బుల నేలా బడిపోవ నెంచితివిరా ♦ పుణ్యాత్ముల న్బెద్దలన్
దలపంబోకయు నీ పితామహుల సం ♦ దాయించు నద్దిట్టగా
దలచీ సందియమంద నీకగున శ్రీ ♦ దా రామలింగేశ్వరా

50 శా పట్టెండబ్బిన నిండుపొట్టకిటు సం ♦ వానమ్ము దూరమ్ముగా
వెట్టంజూచి సహింపనీకుదగునా ♦ బిడ్డల్ వరావానమున్
మెట్టందండ్రి జగానదొప్పగలడే ♦ మేమింతబర్వైతిమే
కట్టా సర్వజగంబులందునకలం ♦ కా రామలింగేశ్వరా

51 శా కట్టం బట్టయులేక చర్మమునునే ♦ గట్టంగ భైక్షంమ్ము చే
నెట్టో పొట్టనుబోయుచుండ ననునీ ♦ వీకీతిబొక్కించుటల్
కట్టా నాయమెయంచు బల్కకెటులో ♦ గన్పట్టినీముష్టిలో
బట్టెండేసిన నీకులోపమెకో దే ♦ వా రామలింగేశ్వరా

52 శా నాకే లేకనుముష్టినెత్తుకొనగా ♦ నన్నిట్టులం జీకగా
నీకుం జెల్లునెయంచు బల్కకుము నా ♦ నీకోసమీ వేయెటో
వీకన్నింకొక రెండువీధులను నా ♦ వీటందగంజూచి న
న్నాకున్ నీకునుగూడ జాలుగద ర ♦ న్నా రామలింగేశ్వరా

53 మ నాకన్నన్ సిరిగల్గువాడెవడురా ♦ నన్నిట్టులన్ జుల్కనన్
లేకిమాటలుబల్కుచుంటి భళి యీ ♦ లీలన్ సరేయుంగొంగిన్
గాకంజెందగ నేనుతాళగలనా ♦ కాసీభపద్దానులన్
శ్రీకంఠా కనిపెట్టకుంటదగునా ♦ శ్రీరామలింగేశ్వరా

54 శా పసిడిన్ వెండియుగొండలంగలిగి నీ ♦ పాఠ్రబమాకాటిలో
మసిమేనందిగబూసి ముష్టికరుగ ♦ న్యాశండ్రి యేముండినన్
బసలేదించుకమైనలోభికని వి ♦ శ్వంబందు జాటింపగా
దెసిలాంగా మసిముష్టులంగొనుట ధా ♦ త్రి రామలింగేశ్వరా

53 మ ధనముండైనను వానియబ్బయయినన్ ♦ ధర్మమ్ము లేకున్నచో
వనధిందొ్రబ్బిన నగ్నిలోబరచిన ♦ న్వర్జింపగాబోదురే
గుణవంతుల్ రహిసత్సభాస్థలిని సం ♦ కోచంబునీ కేలనో
మునిభక్తాంగణకల్పభూమిరుహ శం ♦ భూ రామలింగేశ్వరా

54 మ వనజాక్షుండు వికుంఠలక్ష్మి సురభూ ♦ పాలుండు స్వర్లోకము
న్వనజోద్భూతుడు సత్యలోకమును ది ♦ క్పాలుర్దిగంతమ్ములం
జనలోకంబును దక్షరాజులు భవ ♦ త్సంపూజనల్జేసినీ
యనురాగంబునగాదె యేలిరన వ♦య్యా రామలింగేశ్వరా

55 మ పలుకుల్నేర్చిననేరకున్న గవిత ♦ న్వ్రాయంగ నుఱ్ఱూటలం
గలముంబట్టితినేను నీదయమదిం ♦ గాంక్షించిపేరాసమై
దలఁబూవం గవికోటిమెచ్చగబుధుల్ ♦ తజ్ఞుల్ప్రమోదాంబుధిం
జలకంబాడ రచించుశక్తినిము మీ ♦ శా రామలింగేశ్వరా

56 శా ధారాశుద్ధియుధారణాబలమునొం ♦ దంజేసిపెన్నాపకే
ధారాళంబుగవ్రాయుశక్తినిడివా ♦ గ్ఘాటింబ్రసాదించుద్రా
క్షారంభాపరిపాకమొప్పగృతులం ♦ గల్పింపనెన్నెన్ని యో
మారారీ చతురత్వమీగదె మహా ♦ త్మా రామలింగేశ్వరా

57 మ పుడమింబావనపుట్టువుంబడయుటం ♦ బూర్వాపరప్రక్రియన్
వడిసేయుంటగనేర్చితిన్నడపితి ♦ న్బ్రాజ్ఞుంగులాచారముం
గడుభక్తిన్నినుగొల్చుచుంటిగవితా ♦ కన్యార్థినై ప్రీతితో
నెడనీకంగవితాకుమారినిడవో ♦ యీ రామలింగేశ్వరా

8 మ తడవావంతయు నేయలేక కవితా ♦ తన్వంగి తానంత నే
వడిజిత్రమ్ముల బాపగా వలయునా ♦ ప్రాజ్ఞుల్ప్రమోదాంబుధిం
బడియాదన్వలె నొద్దగానక నృలు ♦ ల్భక్తిప్రపూర్ణాత్ములై
మృడపాదమ్ముల ప్రోలగావలయు నో ♦ శ్రీరామలింగేశ్వరా

59 మ పలుకుంబల్కన దేనియల్ చిలుకగా ♦ బల్కంగనత్యాశువుం
బలుకం జేతో శతావధానసరణిం ♦ ప్రాచీనులంబోలన
న్నైలిమిన్నిల్పుదొ చిత్రబంధకవితా ♦ శ్రీగూర్చి విద్వత్కవీం
ద్రులు మెచ్చంగను జేతొయే మొనగనం ♦ తో రామలింగేశ్వరా

60 శా ధారాళమ్మగు నాకవిత్వము ధరా ♦ దారావతంసమ్ముగా
నీరూపమ్మున నీగుణావళులనే ♦ నేజెప్పగా జేసి ని
స్సారంబైన నరాంకితేచ్ఛ మదికా ♦ సంతైన దోపింపకో
శ్రీరామార్చిత రెంటసౌఖ్యమిడుమీ ♦ శ్రీరామలింగేశ్వరా

61 శా పదివేల్పండితులున్న నిండుసభలో ♦ బ్రజ్ఞన్వధానాశువున్
మదినావంతయు జంకులేక జగతి ♦ న్నామ్రుల్ప్రశంసింపగా
విదితంబుంబొనరించు కోర్కెమదిలో ♦ వేమారునుంగల్గునా
యదనుంగూరిచి సత్ప్రతిష్ఠనిడుమ ♦ న్నా రామలింగేశ్వరా

మ కనగాపూర్వ కవీంద్రులందరును నీ ♦ కారుణ్యముం జేసిగా
ఘనులై మన్ననుమిన్ననుం దమయశః ♦ కాంతావిహారావనిం
బొనరించెందడవేల నన్నునటులే ♦ బోషింపగా వేడితిన్
వినవేమన్నని బ్రోచెబ్రోవనుట ను ♦ శ్రీరామలింగేశ్వరా

63 మ తవయుల్మెచ్చిన నేరకున్న జగతిం ♦ దథ్యమ్ముగాదండిశ్రీ పే
రుననైనంగురుభావముంచెదరొగిన్ ♦ రూపించియూవీడదట
న్మనుమల్లాతను బోలకున్నయెడ నం ♦ మ్మానింపగాబోకు నీ
మనుమండన్గులకీర్తి నిల్వగను గా ♦ మ్మా రామలింగేశ్వరా

64 శా సంతానమ్మునుగన్నకొద్దిహాయులు ♦ న్సంప్రీతియుంగల్గిలో
నెంతోకోరికమెప్పుసేయవలెదా ♦ నన్నెన్నొకొంగొత్తలం
జింతింపన్వలె జూపగావలెను నూ ♦ చిత్తంబుదళ్ళొత్త్రధీ
మంతుల్గాల్వగవిత్వ కన్యకమహా ♦ త్మా రామలింగేశ్వరా

65 మ వినినన్వ్వానులకింపునింపవలయు ♦ న్వ్వాన్నంతనేబోకతా
నునుజేబట్టిపఠింపగావలయుదా ♦ నుంజూచి యూవీడదటన్
దనవారింబఠియింపజేయవలెమీ ♦ దంగూడనాకావ్యమే
కనులంగట్టినయట్టులుండవలె చ ♦ క్కనా్రమలింగేశ్వరా

66 శా ఏపద్యమ్ముబఠింపనెంచినను నా ♦ యీపద్యమేవాక్కునన్
జూపట్టన్వలె నెమ్మదిన్నతమదే ♦ శోధింపగానెంచిదా
నాపద్యార్థమెరింగి యొండొరులతో ♦ నత్యంతమున్బ్రీతిమై
కేపున్మాపుబఠింపనెంచవలెనో ♦ శ్రీరామలింగేశ్వరా

67 మ యతియుంబ్రాసముఛందముంగనగనా ♦ యాసమ్మునాకీయకే
మతిమాత్రమ్మెట్టొదిప్పియట్టులనన ♦ మ్మాసమ్మునేనందగా
మతిమంతుల్దలలూప నానదులుగా ♦ మాట్లాడ నీకొప్పునో
శితికంఠా తమసేవకుండగుట నో ♦ శ్రీరామలింగేశ్వరా

68 మ కవనం బెందుకు రాయటంచు బలుకం ♦ గారాదు యేమందువా
కవనం బేగద దర్పణంబు పుడమిం ♦ గన్గొంటకన్నింటికిన్
గవనం బేగద లేకపోవునెడ నీ ♦ కల్యాణచారిత్రముల్
భువిలో నెట్టుల విశ్రుతంబులగు శ ♦ మ్భూ రామలింగేశ్వరా

69 శా శ్రీనాథాదికవీంద్రులట్టి కవితా ♦ శ్రీనాథుడై ధాత్రిలో
నానారాజకిరీటహార విలస ♦ న్నవ్యార్చులెవ్వాని పా
దానం గ్రాలునతండెగా సుకవియా ♦ తండే సమస్తోర్వి స
మ్మానింపందగు పుణ్యమూర్తియు మహా ♦ త్మా రామలింగేశ్వరా

70 మ ధనమున్నప్పుడు దారబంధువులు ద ♦ ద్దంబ్రీతి గావింతురా
ధనముం గోల్పడ నాకరుం గనునటుల్ ♦ దాక్షిణ్య హీనాత్ములై
గనువారల్ మును వెన్కలం గనక ని ♦ క్కంబిద్ధియా ధాత్రిలో
ధనమే గాదె గుణాస్పదంబుగన శ్రీ ♦ దా రామలింగేశ్వరా

71 శా తాతం దల్లిని తండ్రి నిన్మరియున ♦ త్తన్మామ నాత్మేశ్వరుం
బూతుల్దిట్టిన గొట్టినన్పరులతో ♦ బోవంగ దా నెంచివన్
జేతం బ్రాల్లుపదున్న సింగియును దా ♦ సింగమ్మగారౌనుగా
నేతద్ధాత్రి నివర్తమానమున నో ♦ యీ రామలింగేశ్వరా

72 మ గడపం బచ్చనజేసి తోరణమునే ♦ గట్టంగ గుమ్మమ్మునన్
వడివార్చన్వలె గోనె బియ్యమును నా ♦ బాంధవ్య మేతెంచి వం
గడ కాలంబున నేమొగాని యిపు డా ♦ క్కండైన పోనాదు త
మ్ముడు బాధంబడ జూడ రాదుగద శ ♦ మ్భూ రామలింగేశ్వరా

73 మ తడిగోడంగని కాలుద్రిప్ప వృషభో♦ ద్దామమ్ము చందమ్మునన్
మడిబట్టల్ తడిగుడ్డలాననములు ♦ న్మాకందలేదంచునుం
గడయుంచున్మొదలంచుమధ్యయనుచుం♦ గ్రార్యమ్మునంగేరుయా
వెడగుల్భందుగులోకాక్కానగనును ♦ ర్వ్యిన్ రామలింగేశ్వరా

74 మ కనగాకష్టపుకాలమందెవడు ఏ ♦ కంజేరియోదార్చితా
నునుకష్టంబుసహించియున్ననుల న♦ న్యానానురాగంబుతో
నొనరింపంగలవాడొ వాడిగదయా ♦ యుర్వీస్థలిం బంధుత
న్మనమీయందగుబంధుమాన్యుడుమహా♦త్మా రామలింగేశ్వరా

75 గీ శ్రీయుతుడు చిరంజీవి సు♦ శీలుడరయ
నాదుమేనత్తకొమరుడు ♦ మోదమెసగ
ధరనునరసింహామనుపేర ♦ దనరువాడు
రామలింగేశ రజితాద్రి ♦ రాజవాస

76 మ వరుసన్మేనమరందిరై సఖుడునై ♦ వాత్సల్యతన్ గార్యముల్
గరపన్సోదరుడై యనేకవిధులం ♦ గన్పట్టిమాతమ్మని
న్వరుసన్వత్సర మన్నపానముల సం ♦ భావించి హిందీకళా
ధరహాస్యమ్మునెరుంగజేసి పరిశు ♦ ద్ధా రామలింగేశ్వరా

77 మ తణుకుంగ్రామములోనగానతనస ♦ద్మంబందునన్ స్ఫోటకం
బనురోగంబునబాధలంబడెడు నా ♦ యాత్మీయసోదర్యనిం
దనసోదర్యనికై వడింగనుచు సం ♦ దర్భానుసారమ్ముగా
నుననంబోడుగయొందు వెన్కయునుము♦ న్ను నా రామలింగేశ్వరా

78 మ కనులన్మూయక నొక్కరాత్రియును నా ♦ కన్నన్గడిందిప్రియ
మ్మునుజాగరిత్తయుగల్గికాచియునుమ ♦ మ్ముంధైర్యముంగూర్చు
దనతోడంభుజియింపజేయుచునున ♦ ర్థంబింతలెక్కింపకిం [చో
పునమాపద్వితయమ్మునుంగరపె శం ♦ భూ రామలింగేశ్వరా

79 మ కడుచిన్నప్పుడు మాగృహమ్మునను పీ ♦ కన్యాలతోనేతి మీ
గడలన్నన్నను మించితిన్నఫలమీ ♦ కాలంబునంజూపె నీ
తడునాతమ్మునిస్ఫోటకమ్మునను దా ♦ దాతృత్వతాశ్రితృత్వముల్
నడపెన్భ్రాతృతనెంతయోగ్యుడోగద ♦ న్నా రామలింగేశ్వరా

80 మ నరసింహాఖ్యుని నాదుమేనమరది ♦ న్నాప్రాణతుల్యుంధరా
ధరముల్జక్కలుసోముదున్ప్రివియువే ♦ దంబుల్ధరామండలిం
గరమున్వెల్గెడి యన్నినాళ్లు సిరులం ♦ గల్పించి సంపత్తుల
న్మురిపెంబొప్పగ బ్రోవవేడదను శం ♦ మ్యా రామలింగేశ్వరా

81 మ ఇతనింబెంచినతల్లి యెంతటిమహా ♦ యిల్లాలొ సుబ్బమ్మయు
మతినూహింపగనెంతొప్రేమమున మా ♦ మాతన్దిగద్రావిడా
సుతుకన్నం బదిరెట్లులెక్కవగ నా ♦ సోదర్యునింజూచె నా
సతిక్రీడాసతి యాపెధాత్రిగన నీ ♦ శా రామలింగేశ్వరా

82 మ మలపాకాన్వయవార్ధిశీతకరు నా ♦ మంత్రింపధన్వంతరీ
నిలయున్ శ్రీకరు రామమూర్తినటుపై ♦ నిర్వ్యాజపుంబ్రీతిపై
లలిదావచ్చియుమందులిచ్చెనుగదా ♦ లాలించి యేమిచ్చి వా
రలకష్టంబును దీర్పజాలుదును శ ♦ ర్వా రామలింగేశ్వరా

83 శా పాపంబాయున బావగారోకదు మా ♦ వానిన్గనన్వచ్చి యా
రూపంబెన్నఁదు దానుగానమియులో ♦ లోభీతినేమాత్రిహా
యాపాదించుక మెట్టామందునిడిదా ♦ నాపైని రెన్నాళ్లదా
కా పాపంబొడలేమెరుంగ డకలం ♦ కా రామలింగేశ్వరా

84 శా మావానింగ నెనన్న కారణము న ♦ న్కల్పాకవం శేందువుస్
లావుందక్పక స్ఫోటకంబునకుగా ♦ లంబిచ్చి కొన్నాళ్లనా
భావంబెంతయు గుర్తెరింగినను న ♦ ద్భావంబునంజూచ
ద్భావుండాతని నెన్ననాకగున దే ♦ వా రామలింగేశ్వరా

85 మ తనుడెవ్వాని దయన్వెలుంగు శశిదా ♦ నెవ్వానికారుణ్యముం
గనిమించున్గ్రహరాజి తారకములున్ ♦ గన్పట్టు నెవ్వానియా
జ్ఞనువీచున్పవనమ్ము వహ్నియును ను ♦ ష్ణత్వమ్మునుంగాంచునిం
పున నానిన్ను బరాత్పరుందలతు శ ♦ మ్భూ రామలింగేశ్వరా

86 మ పలువైద్యంబుల బాగుకానిరుజలుం ♦ బాగందుసన్మాలికా
లలితాఖ్యంబనరారు వైద్యమున చా ♦ లామంచిదా వైద్యమం
చెలమింబెద్దలు చెప్పుచుండుటయుగా ♦ నీచేయువారీధరా
స్థలినెవ్వారను గానరారుగద శ్రీ ♦ దా రామలింగేశ్వరా

87 శా కొండల్మాలికలుండుచోటులని లో ♦ కుల్జెప్పగా వింటినే
కొండేగాదె భవన్నివాసమును నా ♦ కొండందునేమాలికే
గండంబుంగడదేర్పగాగలదొ బా ♦ గౌచూచి వైద్యుండవై
దండంనిల్పి కరమ్ముబ్రోవగదె శ్రీ ♦ దా రామలింగేశ్వరా

88 శా కొండల్కొద్ది సువర్ణ రాష్యములు నీ ♦ కుండుగ నేమిచ్చిని
న్దండితున్నని నేయమంచు నిరుపే ♦ దన్నేను సద్భక్తినే
వం డోపతిమొ నీరమోయిదుదుదా ♦ వన్మాతినంతోషివై
బండాభాయవుగాక బోివగదె దే ♦ వా రామలింగేశ్వరా

89 మ ధనమిమ్మంచును నన్నుగోరనెడ పే ♦ దన్నేను నీకీయగా
మణులామాడలరూకలా కనకమా ♦ మాన్యమ్ములాసొమ్ములా
కననేవీగనరావు నాకడను వీ ♦ కన్నిన్ను సేవింపనా
మనమున్వాక్కునుకాయమిచ్చెదమహా ♦ త్మారామలింగేశ్వరా

90 మ మనమున్వాక్కునుగాయమిత్తుననిభీ ♦ మా గారహింబల్కనా
మనమున్వాక్కునుగాయమెవ్వరివిరా ♦ మా సొమ్ముమాకిచ్చుటే
ఘనమాయంచువచింపరాదరయనే ♦ కాలమ్ములోఁజూడ వే
ఘనులేరూకకు బేడనీయుట కలం ♦ కా రామలింగేశ్వరా

91 శా నీవాసర్వవిధాల బూజ్యుడవెగా ♦ నీ నిన్ను బూజింపనా
భావంబెంతయు నిచ్చగించియును నా ♦ పాపంబదేమో మదిం
భావింపన్గడమైననిశ్చలత గ ♦ న్పట్టంగబోఁజెట్టులే
భావింపంగలవాడనో దెలుపు దే ♦ వా రామలింగేశ్వరా

92 మ చనిమెన్మాసములేదు నేటికిని వీ ♦ సం బైనను న్జూవులో
ఘనమేమీగనరాదు డాక్టరులు నిం ♦ కాజూడుడంచేదొ నీ
టినినేత్రిమ్ములవోయనెంచెదరు నే ♦ టీపుల్గనాిరు త
మ్మునికన్నుల్గన నేడ్పువచ్చెడిని క ♦ మ్మ్యా రామలింగేశ్వరా

93 మ పరదేశమ్ముల వైద్యులంగురిచి బో ♦ వన్నారిబత్తెమ్ముకే
కరవైయుండుట దూరదేశముల కే ♦ గన్జాలకున్నాడనే
కరణింబ్రోతువా నాదుసోదరుని నీ ♦ గారుణ్యముంగోరితిం
భరమాసర్వము బ్రోచువానికిది దే ♦ వా రామలింగేశ్వరా

94 శా లేవేమందులు లేవెయౌషధులు నీ ♦ లీలల్గదా సర్వమో
భావాతీత భవత్కటాక్షములకే ♦ బాత్రుండనుంగాన నా
లేవన్నీవయెఱుంగ వేయనుజానే ♦ లీలన్మదాపూరితుం
గావింతోగద దృష్టులింపునెసగం ♦ గన్రామలింగేశ్వరా

95 మ కరుణాశీలుడు భక్తవత్సలుడు శ్రీ ♦ కంఠుండె ముల్లోకముల్
బరిశీలించిననంచునిన్నుసుబుధుల్ ♦ వాక్రుచ్చగావింటినీ
చరణాబ్జంబులనమ్మియుంటిమదినీ ♦ శాకష్టముల్బాపగా
దరుణంబియ్యదెబ్రోవవేదయనుశ్రీ ♦ దా రామలింగేశ్వరా

96 శా కన్నల్గాననివానిజీవనములో ♦ కంబంధువ్యర్థమ్మటం
చెన్నంగాబడుమాటలీవెఱగవా ♦ యిన్నాళ్లుమాతమ్ముడుం
గన్నుల్పక్కగగానకుంటెరుగవా ♦ గానంగనీకాతడో
యన్నాలాతియ నీదుపుత్రుడుగద ♦ య్యా రామలింగేశ్వరా

97 మ తనయుండైనను దుర్గుణుండయిన బా ♦ ధన్బొందుటేనాయమా
ననియోచించుటకైన దుర్గుణముగా ♦ నన్రామ రవ్వాతయున్
గనుగోబోవు గుణాలవాలు దనయు ♦ న్గారిన్యముంబూననీ
మనమెట్లొప్పనొదోచకున్నది మహా ♦ త్మా రామలింగేశ్వరా

98 మ నిలవావంతయుగానరాదు ఋణమా ♦ నత్తైశ్కా నూహింపగా
బాలమాన్వల్పముసోదరుండుడనచూ ♦ పులోృంచమున్నట్లులవ్
దెలుపున్నాయమశూచి మూలమునవో ♦ దేవాథరామండలిం
జలమానన్నిటి బాధలంబరు పనీ ♦ శ్రీరామలింగేశ్వరా

99 శా నీకారామమువల్లకాడగుటనే ♦ నిన్నున్నదాగొల్చుటన్
నాకున్నిత్యము కాటిలోపనియె వి ♦ న్నాణంబుగా నెంచితే
కాకున్నన్మధురోక్తులన్గవనము ♦ న్గల్పించునేర్పుండియున్
శ్రీకంఠా యిటులుంటకేమొ తెలియన్ ♦ శ్రీరామలింగేశ్వరా

100 శా గోచీవెట్టినదాది నేటివరకున్ ♦ గోటీశ్వరుండైననే
గోచీవెట్టియెఱుంగ జిత్తమనుచు ♦ న్గోరంగబోనవ్వనిన్
నీచిత్తంబని నాదుప్రాప్తమనుచు ♦ నిన్నేగదా నమ్మితిన్
నాచిత్తంబును నీవెఱుంగుదుగద ♦ న్నా రామలింగేశ్వరా

101 శా నాచిత్తంబును నీవెఱింగియును నా ♦ నాబాధలంబెట్టగా
నీచిత్తంబెటులొప్పెరా వరదుడా ♦ నేనేమిపైవాడనా
నీచిత్తంబెటులున్నగాని వినుమీ ♦ నిక్కమ్ము ముమ్మాటికిన్
నాచిత్తంబున నిన్నువీడనుగద ♦ న్నా రామలింగేశ్వరా

102 శా దారాపుత్రులపోషణార్థ మిసుమం ♦ తైనన్మదింగోరగా
నేరంగాని మదీయసోదరునకున్ నేత్రాంధతన్మాన్పవే
సారుల్దెప్పక నాకుదప్పదదివి ♦ శ్వాసమ్ము మైసేయనో
మూరారీ మరినీకుదప్పదు మహా ♦ త్మా రామలింగేశ్వరా

103 మ ఇలలోబిడ్డలు చిక్కులంబడగ తం ♦ డ్రితన్నుగానట్టులం
తలపన్లోకులు సాయమాడుగాకా మా ♦ తప్పేమి మేమిట్టులం
సిలుగుల్పొందగ జూచియూరకొనగా ♦ జేజేతులన్నివు మ
మమ్ములకష్టంబులపాలుసేయుటకుశ ♦ మ్భూ రామలింగేశ్వరా

104 మ తనయుల్ తప్పులుజేసినన్ జనకుడీ ♦ ధాత్రిస్థలిం బెద్దగా
మనమందెంచినవాడొకండుగలడే ♦ మాకర్మమా లేకనీ
గాన మేయట్టిద నీదుపుత్రిడిపుడ ♦ త్తులొక్కంచవు న్మావుల
న్ననగా జూచి సహింపజొచ్చిత కలం ♦ కారామలింగేశ్వరా

105 మ తనయుండెగ్గుల బెక్కుసల్పినను గో్ర ♦ ధంబూనిదాబిడ్డని
న్గనులంగానక కష్టముల్బ్బదునెడం ♦ గాపాడగాబోక పి
ల్పినమాట్లాడక దారుణమ్ముగ ధరన్ ♦ శిక్షించినంతోషము
న్గనుతండెక్కడ గానరాదు గగనం ♦ గా రామలింగేశ్వరా

106 మ చెడుగైనన్నన బిడ్డనెవ్వడునుదా ♦ శిక్షింపగాబోడొక
వ్వడు శిక్షించినగాని యెవ్వడును ద ♦ వ్వాల్సేయకుండంగనే
గడెయోగంటయొబుద్ధివచ్చునటు ♦ నూత్నమ్మేదొగావించునో
మృడకానీ యిటుసేయునిష్టపడునా ♦ శ్రీరామలింగేశ్వరా

107 శా యేదోచేసితివింతమట్టుకు నికే ♦ నేదోయుపాయమ్మునన్
భేదంబింతయు లేకనీదు తనయున్ ♦ బిన్నన్మదీయానుజుం
బేదన్గన్నుల బాగుగానొసగి సం ♦ ప్రీతిన్మదంబిచ్చియో
శ్రీదాబ్రోవుము రామచంద్రునినాగిన్ ♦ శ్రీ రామలింగేశ్వరా

108 మ చిఱుతండుత్త ముదార్యసమ్మతుడు మా ♦ చిన్నారిసోదర్యుడో
కరుణాసాగర రామచంద్రుడు భవ ♦ త్కారుణ్యముంగోరి నీ
చరణాబ్జమ్ములబట్టి నేడితనికిన్ ♦ సంప్రీతిమైగన్నుల
న్గరుణంన్గూరిచి వేగబ్రోవదగు జ ♦ క్కన్రామలింగేశ్వరా

109 శా శ్రీసవన్నమునీగుణోత్కరమునీ ♦ శీలమ్ము శ్రేయమ్మునీ
వానమ్మోత్తమమానిహ్మన్నిలయమా ♦ బ్రహ్మంతవాడెంతొ పే
రానన్బద్ధగనీవిశేషములప్రా ♦ యంబూనినీసమ్ములో
నాసన్వీడిననాకునేర్పుగలద ♦ య్యారామలింగేశ్వరా

110 శా నీరూపమ్మునునీగుణోత్కరముల ♦ న్నీచైత్యములంజెప్పగా
నారంభంబొనరించుచుంటిదనజా ♦ త్యంధుండుసీతాంశునిం
పారస్పర్శనసేయబూనుటయుచే ♦ బారీతనొడ్డెక్కగా
పారావారమునందుజొచ్చుటయుదే ♦ వా రామలింగేశ్వరా

111 మ ఘనవాశిష్ఠనదీతటమ్మునబుధా ♦ గారమ్మునై నెమ్మనీ
వనివంశేందువునారసింహాఖ్యుబుధుల్ ♦ వహ్యాయనంజేయబె
న్వొనుశ్రేయమ్ములకిక్కయైజగతిశా ♦ నూరగ్రహారమ్మునా
జనుగ్రామంబుగనీకునాకునెలవీ ♦ శా రామలింగేశ్వరా

112 మ కనుకన్వారికులమ్ముసంపదలదూ ♦ గంజేసియెక్కాలము
న్మనయూరంగలసర్వవర్ణములున ♦ న్మార్గానురక్తాత్ములై
మనగాశ్రీలకునాటపట్టగుచుబే్రి ♦ మన్జూచిపోషించియిం
పునమాజేయుసపర్యలంగొనుముశ ♦ మ్భూ రామలింగేశ్వరా

113 మ ధరణిస్థాఖిలరాజపూజితనుపా ♦ జాబ్జాతుడౌ వెంకటే
శ్వరవిద్వత్కవిరాజశిష్యుడనుశ్వ ♦ శ్వద్భక్తి నెల్లప్పునీ
చరణాబ్జంబులగొల్చువాడ నెదనీ ♦ శాచెల్లపిళ్లాన్వయా
ధరణంబాపిన వెంకటేశ్వరుడదే ♦ వారామలింగేశ్వరా

114 మ మృడనీపాదసరోజయుగ్మము మదిన్ ♦ శ్రీమీరసవ్వాడుదా
గడుభక్తిన్నిలుపంగనేర్చునో భవ ♦ త్కారుణ్యమార్తండగా
బడయన్నేర్చును సర్వసంపదల కా ♦ వాసంబునై వెల్గునే
కడజాతిజ్ఞనియించినజ్ఞనుడు చ ♦ చక్కనామలింగేశ్వరా

115 మ మణులున్మాడలురూకలున్గనకమున్ ♦ మాన్యబులున్సొమ్ములున్
గనగానన్నియు నస్థిరమ్ములని బా ♦ గాజూచినీపేరుతో
ననవద్యమ్ములుశాశ్వతమ్ములును ప ♦ ద్యాఖ్యన్రహిన్మించునీ
మఠులంగూర్చితికాన్కవెట్టగమహా ♦ త్మా రామలింగేశ్వరా

116 శా నామీదందయయుంచినాయనుజుడ ♦ న్నంబింతసొంతమ్ముగా
ధీమంతుల్వొగడంగ దెచ్చుకొనసీ ♦ దివ్యాపధవారితమున్
నేమంబొప్పగగూర్చి కన్నులిడుమీ ♦ నేసేయుసత్కారమో
స్వామీనూటపదారులందుకొను మీ ♦ శారామలింగేశ్వరా

సమాప్తము

శారదా ప్రెస్, తణుకు.

ముద్రిత తెనుగు, ఇంగ్లీషు గ్రంథములు, కేటలాగులు, కోర్టుఫారములు, లెటరుహెడ్డులు, రశీదులు, బిల్లుబుక్కులు, కవర్లు, కార్డులు, శుభలేఖలు, నోటీసులు మొదలగునవి నన్ని యావశ్యకమైన ధరలకు అందముగా ముద్రించి సకాలములో ఇవ్వబడును.

వంగూరి సాంబశివరావు.

ప్రొప్రయిటరు.

శ్రీ ధన్వంతరయేనమః

అశోక

ఈ ఔషధరాజము స్త్రీల గర్భాశయ, ఆర్తవ, ప్రదర (కుసుమ) వ్యాధులకు అమృతమువంటిది అమితఋతురక్తస్రావమును నిర్మూలించును వాడువిధానము మందుతో పంపబడును.

ఔన్సుసీసా 1కి రు 0—8—0

☞ కావలయువారు ఈక్రిందివిలాసమునకు వ్రాయుడు.

పి. ఆర్. మూర్తి అండ్ కో.

శ్రీగోపాలకృష్ణాయుర్వేదనిలయము

శాకరపర్రు, తణుకు తాలూకా, ప. గోదావరి.

ప్రొప్రైటర్సు
ఆయుర్వేదవిశారద } పి. ఆర్. మూర్తి.
పి. యస్. మూర్తి.

—:o:—

శ్రీకామేశ్వరీఆయుర్వేదనిలయం

ఖండవల్లి, తణుకు తాలూకా, పశ్చిమ గోదావరిజిల్లా.

ఈనిలయమునందు సమస్తదీర్ఘవ్యాధులకు అన్ని జాతులసుఖ వ్యాధులకుగ్యారంటీగా చికిత్స చేయుచు శాస్త్రోక్తముగాతయారైన దివ్యౌషధములు న్యాయమైన ఖరీదులకువిక్రయించబడును.

శాకరపర్తి కామేశ్వరావు,

(వైద్యరాజ ద్విభాష్యం వెంకటేశ్వర్లుగారి ప్రియశిష్యుడు)

చికిత్సకులు.